# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 14 జనవరి 2025

Digital Edition


## కౌశిక్ రెడ్డిపై స్పీకర్‌కుఫిర్యాదు



ప్రజా గొంతుక డెస్క్ కరీంనగర్ జెడ్పీ సమీక్ష సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హంగామా సృష్టించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కి కౌశిక్ రెడ్డిక మధ్య మొదలైన వాగ్వాదం కాస్తా చేయి చేసుకునే వరకు వెళ్లింది.నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌పైకి కౌశిక్ రెడ్డి వెళ్లారు. దీంతో సమావేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే స్పందించిన పోలీసులు కౌశిక్‌కు బయటకు లాక్కుని వెళ్లారు. కాగా ఈ ఘటనపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ సోమవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన సమావేశంలో కౌశిక్ తనను తీవ్రంగా దుర్భాషలాడారని, ప్రజా సమస్యలపై మాట్లాడుతుంటే అడ్డుకోవడమే కాకుండా చేయి చేసుకున్నారని సంజయ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రౌడీలా ప్రవర్తిస్తున్న కౌశిక్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా సంజయ్ ఫిర్యాదును స్వీకరించిన గడ్డం ప్రసాద్ కుమార్.. ఘటనకు సంబంధించి వివరాలు తెప్పించుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌పై దాడికి ప్రయత్నంచేశారని కౌశిక్‌పై పోలీసులు కేసులు నమోదుచేశారు.

## వాస్తవాలు తెలుసుకుని రాయండి



ప్రజా గొంతుక డెస్క్ వైకుంఠ ద్వార దర్శనాల కోసం ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్పందించారుసోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జనవరి 8న దురదృష్టకర సంఘటన జరిగిందని...అది చాలా బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనకు గాయపడి చికిత్స పొంది కోలుకున్న భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వస్థలాలకు పంపించామన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు మూడు ప్రత్యేక బృందాలుగా వెళ్లి మృతుల కుటుంబాలకు చెక్కులను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పాల్గొన్నారని.. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సుమారు 31 మందికి చెక్కులు ఇవ్వడం జరిగిందని... మరో 20 మందికి ఇవ్వాల్సి ఉందన్నారు. వారికి మరో రెండు రోజుల్లో చెక్కులను అందజేస్తామన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా ఆవేదన వ్యక్తం చేశారన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను భక్తులు నమ్మొద్దని తెలిపారు. కొంత మంది పనిగట్టుకొని తన మీద అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. వాస్తవం తెలుసుకొని వార్తలు రాయాలని విజ్ఞప్తి చేస్తున్నానని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు పేర్కొన్నారు.

## సంక్రాంతి జాతర.. ఏపీ వైపు భారీగా వాహనాలు

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నుంచి తెలంగాణ, ఏపీలోని వివిధ ప్రాంతాలకు రికార్డు స్థాయిలో ప్రయాణికులు తరలిపోయారు.దీంతో తెలుగు రాష్ట్రాల వారధి హైదరాబాద్ %-% విజయవాడ 65వ జాతీయ రహదారిపై మూడు రోజులపాటు సంక్రాంతి వాహనాల రద్దీ కొనసాగింది. గత ఏడాది రికార్డును బ్రేక్ చేస్తూ ఈసారి పంతంగి టోల్ ప్లాజా మీదుగా వాహనాలు వెళ్లాయి. ఈ టోల్ ప్లాజా మీదుగా ఎన్ని వాహనాలు వెళ్ళాయో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.సంక్రాంతి కోసం నగరవాసులు పల్లెబాట పట్టారు. కుటుంబ సభ్యులతో లక్షలాదిమంది ఊరి బాట పట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల వారిది హైదరాబాద్ విజయవాడ 65వ జాతీయ రహదారి మూడు రోజులపాటు వాహనాలతో కిక్కిరిసిపోయింది. రికార్డు స్థాయిలో నగర వాసులు ఏపీ, తెలంగాణ పల్లెలకు వెళ్లారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లేందుకు ఈ హైవేపై చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని కీసర వద్ద మూడు టోల్ ప్లాజాలు ఉన్నాయి.ఈ ఏడాది కూడా హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల సందడి చేశాయి



## ముగిసిన మాజీ ఎంపీఅంత్యక్రియలు



ప్రజా గొంతుక డెస్క్ మాజీ పార్లమెంట్ సభ్యుడు దివంగత మంద జగన్నాథం అంత్యక్రియలు సోమవారం ముగిసాయి. చంపాపేట్ లోని నివాసానికి పలువురు ప్రముఖులు తరలి వచ్చి ఆయన పార్థివ దేహం పై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారుకుటుంబ సభ్యులను పరామర్శించారు. మంద జగన్నాథం అంతిమ యాత్రలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణా రావు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ఎంపీ మల్లు రవి, కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ , సంపత్ కుమార్, ఎంఆర్ పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ తదితర ప్రముఖులు దోభీఘాట్ లోని స్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజా గొంతుక డెస్క్ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, పారదర్శకంగా లబ్ధి చేకూరుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఇంఛార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి నాలుగు కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు రూ. 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని చెప్పారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని, జిల్లా మంత్రి చే జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రోసిడింగ్స్ అందజేయాలని అన్నారు.




## మోడీని పొగడ్తలతో

### ముంచేసిన ఒమర్ అబ్దుల్లా..

ప్రజా గొంతుక డెస్క్ కాశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలో నిర్మించిన జడ్-మోడ్ టన్నెల్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, ఎల్‌జీ మనోజ్ సిన్హా హాజరయ్యారు.జమ్మూకాశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. ఒమర్ అబ్దుల్లా ప్రతిపక్ష పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడిగా ఉన్నప్పటికీ.. గత కొద్ది రోజులుగా ప్రధాని మోడీ మధ్య చాలా మంచి సమన్వయం కనిపించింది. సొరంగం ప్రారంభోత్సవం సందర్భంగా ఒమర్ అబ్దుల్లా నరేంద్ర మోడీని కొనియాడారు. మీరు మీ వాగ్దానాలన్నీ నెరవేరుస్తున్నారని అన్నారు. మీరు కాశ్మీర్, ఢిల్లీ మధ్య హృదయ దూరాన్ని తగ్గించారన్నారు.కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. “మీరు ఈ సొరంగాన్ని ప్రారంభించడం మా అదృష్టం. ఈ ప్రాజెక్ట్‌లో చాలా అడ్డంకులు ఉన్నప్పటికీ.. మీరు, నితిన్ గడ్కరీ పనిని వేగంగా పూర్తి చేశారు. ఇప్పుడు సంవత్సరంలో 12 నెలలూ ఇక్కడికి పర్యటకులు వస్తారు. కాశ్మీర్ దేశంలోని అన్ని ప్రాంతాలకు అనుసంధానించబడుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్ల సరిహద్దుల్లో శాంతి నెలకొంది. దీంతో మారుమూల ప్రాంతాలకు సైతం ప్రజలు చేరుకుంటున్నారు. ఇప్పుడు సోనామార్గ్‌కు కూడా చాలా మంది వస్తారు.



## మహిళలందరికీ చంద్రబాబు కుటుంబం కానుక

ప్రజా గొంతుక డెస్క్ చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో భోగి, సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకల్లో సీఎం చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులను చంద్రబాబు, నారా భువనేశ్వరి , బ్రాహ్మణి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో భాగంగా రంగవల్లులు తీర్చిదిద్దిన వారందరికీ రూ.10,116 చొప్పున కానుక ఇస్తున్నట్లు చెప్పారు. అందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆమె ఆకాంక్షించారు. పిల్లలకు నిర్వహించిన వివిధ రకాల పోటీలను చంద్రబాబు తిలకించారు. నారావారిపల్లెలో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.






# భారతదేశపు మొదటి తరం బీటా బేబీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భారతదేశపు మొదటి తరం బీటా బేబీ జనవరి 1, 2025న మిజోరాంలో జన్మించింది. ఐజ్వాల్‌లోని దర్ట్‌లాంగ్‌లోని సైనాడ్ హాస్పిటల్‌లో అర్ధరాత్రి 12:03 గంటలకు ఈ చారిత్రాత్మక సంఘటన జరిగింది.జనరేషన్ బీటాకు సంబంధించి, ఇది 2025 నుండి ప్రారంభమయ్యే తరం అని, ఇది సాంకేతికంగా మరియు సామాజికంగా కొత్త దిశను తీసుకుంటుందని నిపుణులు అంటున్నారు.నవజాత శిశువు మరియు అతని తల్లి పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు. కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది ఈ క్షణాన్ని చాలా స్పెషల్‌గా అభివర్ణించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మిజోరాం ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం, జనరేషన్ బీటా అనేది 2025 తర్వాత పుట్టిన తరం. ఈ తరం సాంకేతికత మరింత అభివృద్ధి చెందిన యుగంలో పెరుగుతుంది. భారతదేశపు మొదటి తరం బీటా బేబీగా ఫ్రాంకీ రెమారుత్డికా జాడెంగ్ పేరు చరిత్రలో నిలిచిపోయింది. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా మిజోరం పేరు కూడా చర్చనీయాంశంగా మారిందని సైనాడ్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు.2025లో ప్రారంభమయ్యే ఈ కొత్త తరం 'జనరేషన్ బీటా'గా పిలువబడుతుంది. కృత్రిమ మేధస్సు,రోబోటిక్స ఆటోమేషన్ ఆధిపత్యం ఉన్న ప్రపంచంలో ఇది పెరుగుతుంది. ఈ పిల్లలు సాంకేతిక పురోగతితో పాటు పర్యావరణ సామాజిక మార్పులను చూస్తారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):




భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగలను పురస్కరించుకుని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రైతు రుణమాఫీ,సకాలంలో ధాన్యం కొనుగోళ్లు,సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు,పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు.తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో,సిరిసంపదలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు.పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని మంత్రి యువతను కోరారు.ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని మంత్రి సురేఖ భగవంతుని ప్రార్థించారు.



# మేఘన అభయ హస్తం

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండల పరిధిలో తో మాలపల్లి గ్రామానికి చెందిన చాంద్ పాషా తల్లి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. అట్టి వ్యక్తికి దహన సంస్కారాల నిమిత్తం తోమాలపల్లి కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్ గారి దృష్టికి తీసుకువెళ్లగా మేఘా రెడ్డి గారి ఆదేశాల మేరకు మేఘన అభయ హస్తం కింద 5000/- రూపాయలు మృతురాలు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు రంగన్న యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్, చంటి,బోయ రాముడు, జీకే రాముడు, సంఘం అధ్యక్షులు ఉమేష్ గౌడ్, గ్రామ యువజన అధ్యక్షులు వ కుమార్, మాజీ వార్డు నెంబర్ టి విష్ణు, అశోక్, టి గోవర్ధన్ యాదవ్, ఉదయ్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి,మకర సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):




మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రివర్యులు మరియు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కుటుంబ సమేతంగా ఈ రోజు ఉదయం ఐనవోలు లోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వేదపండితులు వారికి ఆశీర్వచనం చేసారు అనంతరం దేవాలయ ఈవో స్వామి వారి శేషవస్త్రాన్ని బహుకరించినారు.ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య తెలంగాణా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ ఐనవోలు మల్లన్న ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు.

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట నియోజక ప్రజలకు మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు బాల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి,అచ్చంపేట లో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం సమగ్ర అభివృద్ధి కోసం, ఈ నూతన సంవత్సరంలో హామీలన్నీ అమలుచేసి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. సంక్రాంతి నుండి ప్రజలు నూతన ఆలోచనలతో కుటుంబ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో, బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

# 41వ డివిజన్ ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ పోశాల పద్మ-స్వామి గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగలను పురస్కరించుకొని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి గౌడ్ వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.రైతు రుణమాఫీ,సకాలంలో ధాన్యం కొనుగోళు ,,సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు,వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు,పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో,సిరిసంపదలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని యువతను కోరారు.ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ భగవంతుని ప్రార్థించారు.

# వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి/(నవీన్):



వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలకు మకర సంక్రాంతి,కనుమ శు భాకాంక్షలు 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి,వరంగల్ తూర్పులో మంత్రి కొండా సురేఖ పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం సమగ్ర అభివృద్ధి కోసం,ఈ నూతన సంవత్సరంలో హామీలన్నీ అమలుచేసి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు.సంక్రాంతి నుండి ప్రజలు నూతన ఆలోచనలతో కుటుంబ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో,బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

# గంగాయ్య పల్లి ఆరాధన ఉత్సవాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 13:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గంగయ్య పల్లి లోని సద్గురు ఫాజిల్ నగర్ చిష్తి 43వ ఆరాధన ఉత్సవాలు ఈనెల 15 నుంచి 17 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆశ్రమ నిర్వాహకులు నర్సింలు చిష్తి తెలిపారు. 15న ఖవ్వలి , గంగారాధన,గందల్లె వనం,16 న దీపారాధన, పుష్పాలంకరణ, భజన అన్నదానం ఉంటాయని వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.



# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 13 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,సీతారాం తాండా గ్రామ పంచాయతీలో పద్మావత్ లచ్చిరాం, అనరోగ్యం బాగాలేక మృతి చెందాడు. ఆ కుటుంబాని పరామర్శించిన ప్రముఖ సంఘసేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధులనుండి పదివేల 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో శివంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, సీతారం తండా, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయక్, మహేందర్ విజయ్ అజయ్ మోహన్, రామ్ సింగ్, సక్రు నాయక్ వెంకట్ బిఆర్ఎస్ కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు.




# పతంగులు ఎగురవేస్తున్నారా.. అయితే ఈ జాగ్రతలు తప్పనిసరి

వరంగల్ తూర్పు ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి,41వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఇండిపెండెంట్ అభ్యర్థి కొత్తగట్టు రవి(స్టాలిన్)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

పతంగులు బిల్డింగ్‌లపై ఎగురవేసేటప్పుడు కింద పడే అవకాశం ఉంటుంది.అందుకే చూసుకొని పతంగులను ఎగురవేయాలి.

-మాంజా దారాల వినియోగంతో మెడకు చుట్టుకొని చనిపోయే అవకాశం ఉంది.

-విద్యుత్ స్తంభాలు,తీగలు,ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద గాలి పటాలు ఎగురవేయవద్దు.

-విద్యుత్ వైర్ల మీద పడిన గాలి పటాలను తీసుకునేందుకు ప్రయత్నించరాదు.

-తెగిపోయిన పతంగుల దారాలు పక్షుల మెడలకు బిగుసుకొని చనిపోయే అవకాశం ఉంది.కాబట్టి పతంగులను ఖాళీ ప్రదేశాల్లో ఎగురవేయాలి.

# మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బండారి గంగాధర్.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,జనవరి 13:



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత బీసీ నాయకులు శివంపేట మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అధికారులకు,అనధికారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాస్ ఎన్నిక

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని విజయ చంద్ర ఫంక్షన్ హాల్ లో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్,సొసైటీ చైర్మన్ గౌరవ కనకం మొగులయ్య,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఆనంద,మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,పరిగి ఇంచార్జి,సుభాష్,అధ్యక్షులు ఎర్రం.రాములు,జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు మండల నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు,కమిటి సభ్యులందరికి మెమొంటో అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.కులకచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,అధికార ప్రతినిధి నల్లమల్ల మొగులయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకటయ్య,ఉపాధ్యక్షులు పి.యాదయ్య,ప్రధాన కార్యదర్శి నాగరాజు,రాజు,బాబు,కోశాధికారి హనుమంత్,పి.బాలకృష్ణ, రాములు,పి.బాబు,పి.భాస్కర్, రాఘవేందర్,రాజశేఖర్,శ్రీను, వెంకట్,వెంకట్,బిచ్చన్న,సురేష్ తదితరులు కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో సంఘము పెద్దలు మార్కెట్ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,ఉపాధ్యాయులు పెంటయ్య,చుక్కయ్య,బక్కని వెంకటయ్య,నర్సిములు,బాలకృష్ణ రావ్,బంధయ్య,నాగని ఎల్లయ్య, రాంచేందర్,వెంకటయ్య,ఉపాధ్యాయులు తుప్పలి ఆనంద్, వెంకటయ్య,కృష్ణయ్య,వెంకటయ్య, వెంకటయ్య,మాషయ్య, వెంకటయ్య,బాబాయ్య,చెంద్రయ్య, చెంద్రయ్య,రాములు, వెంకటయ్య,కృష్ణ,శ్రీనివాస్, శ్రీనివాస్,శ్రీను,భీమయ్య, ఆనంద్,శ్రీను,శ్రీను,సత్యయ్య, రాంచేందర్,కొడుదుటి బాను,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామిడి శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,పాలమాకుల జంగయ్య -పానుగంటి పర్వతాలు ప్రజా గొంతుక /శంషాబాద్, జనవరి 12:



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరియు ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి, పెద్దలు, పార్టీ సహచరులు, కార్యకర్తల శుభాకాంక్షలను స్వీకరించారు.వేడుకలో పాల్గొన్న ముఖ్య నాయకులు..పాలమాకుల జంగయ్య – సీపీఐ జిల్లా కార్యదర్శి,అందోజు రవీంద్ర చారి – రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,పానుగంటి పర్వతాలు – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి,కె. రామస్వామి – జిల్లా అధ్యక్షుడు,బాతరాజు నరసింహ – సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,వడ్ల సత్యనారాయణ – ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి,కన్నవారి నరసింహారెడ్డి – భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి,నర్రగిరి భవన – శంషాబాద్ మండల కార్యదర్శి,స్వామి – గండిపేట మండల కార్యదర్శి,సక్రు నాయక్ – జిల్లా కార్యవర్గ సభ్యుడు,పాశం యాదగిరి – ప్రముఖ జర్నలిస్టు,కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఆయన సీపీఐ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లే విధానంలో కార్మిక హక్కుల కోసం గట్టి పోరాటాలు చేస్తున్నట్లు అభినందించారు. పార్టీ అభివృద్ధిలో ఆయన పాత్రను ప్రశంసిస్తూ, సమాజం పట్ల ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలపై చర్చించారు. పార్టీ అభివృద్ధి కోసం మరింత బలంగా పనిచేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో దృఢంగా కట్టుబడి ఉండాలని కార్యకర్తలను ప్రోత్సహించారు.ఈ వేడుకలో పార్టీలోని అనేక మంది కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శంషాబాద్ ప్రాంతంలో ఈ కార్యక్రమం కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

చౌడారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య గౌడ్ అన్నారు.మండలంలోని చౌడారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ మహిళలకు,ఆడపడచులకు సోమవారం నాడు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతి నుండి పదవ బహుమతి వరకు బహుమతులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా దూడల సిద్ధయ్య గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు.పోటీలో విజేతలుగా నిలిచిన 10 మంది మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సలేంద్రి మహేశ్వరి శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ల శ్రీకాంత్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ యువ మహిళా నాయకురాలు చెరుకూరి మౌనిక సంపత్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ యాసారపు పరశురాములు,కాసాని రాజేందర్ యాదవ్,ముక్క వెంకన్న,మునిగే కళ్యాణ్,చెరుకూరి సిద్ధులు,యాసారపు మనోహర్ పాల్గొన్నారు.

# మందా జగన్నాథం మృతి బాధాకరం – షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజా గొంతుక /షాద్ నగర్, జనవరి 13:



సీనియర్ నేత మరియు నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు మందా జగన్నాథం మృతి పట్ల షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మందా జగన్నాథం భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించిన వారు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,"మందా జగన్నాథం చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన ప్రజా సేవలో పెట్టిన కృషి అన్ని తరాలకు ఆదర్శంగా ఉంటుంది," అని అన్నారు."మందా జగన్నాథం కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం," అని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులకు ఓదార్పు.నేతలంతా మందా జగన్నాథం కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, ఈ కష్ట సమయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.ఈ సందర్భంగా మందా జగన్నాథం చేసిన ప్రజా సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన నాయకత్వం, సామాజిక సేవల పట్ల నివాళులు అర్పించారు. మందా జగన్నాథం మరణం ద్వారా ప్రజలకు, రాజకీయ రంగానికి తీరని లోటు వాటిల్లిందని నాయకులు పేర్కొన్నారు.నివాళి కార్యక్రమంలో పాల్గొన్న వారు.వీర్లపల్లి శంకర్ – షాద్ నగర్ ఎమ్మెల్యే,మల్లు రవి – ఎంపీ, నాగర్ కర్నూల్,ఇతర పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు

# లింగంధన గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సలానా ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్గాల లక్ష్మీనారాయణ గౌడ్, 5000 రూపాయలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండిల తిరుపతిరెడ్డి రెండు వేల రూపాయల సింగల్ విండో డైరెక్టర్ రాజమౌళి మధుసూదన్ గౌడ్ 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల భాస్కర్ నాగిళ్ళ కృష్ణ ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో (రాజమోని రవీందర్ గౌడ్)



రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని,లింగంధన గ్రామంలో ప్రతి సంవత్సరం జనవరి 14, 15, 16 తేదీల్లో లింగంధన గ్రామంలో ప్రతి ఏడాది జరుగుతున్న ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు ఈ సారి కూడా ఎంతో ఆహ్లాదకరంగా ఘనంగా నిర్వహిస్తారు.గ్రామస్తుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, పలు దాతల ఆర్థిక సహకారం ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ముఖ్య దాతలు..మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్క్ లక్ష్మీనారాయణ గౌడ్ రూ. 5000 విరాళాన్ని అందజేశారు.బిఆర్ఎస్ నాయకులు బండేల తిరుపతి రెడ్డి రూ. 2000 సహాయం చేశారు.మాజీ సర్పంచ్ కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని.మధుసుధన్ గౌడ్,50 కిలోల బియ్యాన్ని అందించారు.మంగలి భాస్కర్, నాగిల్ల కృష్ణయ్య ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు:గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు నాగిల్ల రామస్వామి,లక్ష్మీ నరసింహ రెడ్డి, నాగిల్ల వెంకట్, నాగిల్ల కృష్ణ, మంగలి భాస్కర్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇస్తారి, మంగలి వెంకటయ్య, మంగలి శ్రీను, భీమయ్య, మైసయ్య, సత్తి, తదితరులు. కమిటీ సభ్యుల మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు, నాయకులకు, దాతలందరికీ కమిటీ సభ్యులు ఎండి మౌలాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఉత్సవాలు గ్రామంలో సామాజిక సమైక్యతకు, సంప్రదాయాలకు స్ఫూర్తినిచ్చే విధంగా కొనసాగాయి. గ్రామ ప్రజల భాగస్వామ్యం ఈ ఉత్సవాలకు మరింత శోభను తీసుకువచ్చింది.

# శ్రీగోదారంగనాథ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

వలిగొండ జనవరి 13 ప్రజా గొంతుక ప్రతినిధి



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం నందు నిర్వహిస్తున్న అధ్యాయ దినోత్సవాల్లో భాగంగా సోమవారం.అర్చకులు, వేదపండితులచే అంగరంగ వైభవంగా భక్తజన సమూహంతో కన్నుల పండుగగా నిర్వహించడమైనది. అనంతరం "నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్" నల్లగొండ వారిచే కూచిపూడి, భరతనాట్యం మరియు "చిందు యక్షగాణ కళాబృందం వారిచే మాయ సుభద్ర" నాటకం నిర్వహించడం జరిగింది. దేవస్థానం చైర్మన్ %ు%కార్యనిర్వహణాధికారి గారిచే శ్రీ గోదారంగనాథ స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందచేశారు. జంగారెడ్డి పల్లి వాస్తవ్యులు బద్దం పుల్లారెడ్డి దంపతులచే భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు కొడితాల కరుణాకర్, అర్రూర్ వెంకటేష్, రేఖల ప్రభాకర్, మైళ్ల అంజయ్య, బండి రవికుమార్, గుండు జగన్ మోహన్ రెడ్డి, అంబాల ఊషయ్య, ఈతాప రాములు, శమతి జక్కల కేతమ్మ, కొమిరె బాలేశ్వర్ మరియు మాజీ %వీ్రూా%. నూతి రమేష్ దంపతులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి అనంతరెడ్డి , మండల నాయకులు, గ్రామ పెద్దలు, అర్చకులు మరియు సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# వరంగల్ తూర్పు నియోజకవర్గం,41వ డివిజన్ ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు) ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):

భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగలను పురస్కరించుకొని 41 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రైతు రుణమాఫీ,సకాలంలో ధాన్యం కొనుగోళ్లు,సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు,వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు,పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)అన్నారు.తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో,సిరిసంపదలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని యువతను కోరారు.ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని ఎండి.యూసుఫ్(తబ్బు)భగవంతుని ప్రార్థించారు.



# 19 వసంతాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం..!

ఆటలు పాటలతో పాత జ్ఞాపకాలతో సరదాగా సాగిన సమ్మేళనం..!

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజక వర్గం :జనవరి :13




నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంనిడమనూరు మండలంముకుందాపురం పట్టణం లో శాంతినికేతన్ గురుకుల ఉన్నత పాఠశాల లో 2005-2006 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను అనుభవాలు గుర్తుకు తెచ్చుకున్నారు, తమకి విద్యను బోధించినటువంటి గురువులకు శాలువులతో సన్మానం చేసి ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత అందరూ ఇలా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు,ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ బాసిరెడ్డి అక్కిరెడ్డి, డాక్టర్ కనకాల్ రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, మౌలానా, దామోదర్,వెంకట్ రెడ్డి,లక్ష్మారెడ్డి,చారి, కృష్ణయ్య, లక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమ అర్గనైజర్స్ అన్నపూర్ణ, అనిత, సుధాకర్ రెడ్డి,రాజు, ప్రభాకర్ రెడ్డి,నాగిరెడ్డి,శ్రీను, రవి మరియు విద్యార్థిని విద్యార్థులు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు

# కౌశిక్ రెడ్డి కి కల్వకుంట్ల కుటుంబంపై ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల పై లేదు..ప్రణవ్.

– జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై దాడిని ఖండిస్తున్న.– హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడు.– కౌశిక్ రెడ్డి తీరును కేటీఆర్,హరీష్ రావు సమర్థిస్తారా?– ఇలాంటి గుండాయిజన్ని ప్రోత్సహిస్తుంది బిఆర్ఎస్ పార్టీ కాదా?– కేటీఆర్,హరీష్ రావు మీ ఎమ్మెల్యేని మెంటల్ హాస్పిటల్ లో చేర్పించండి.– నీయోజకవర్గ అభివృద్ధిపై నీకు సోయి లేదు.– ఫిరాయింపులపై మాట్లాడే అర్హత లేదు.– మొగోడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్.పోటీ చేస్తే ఎవరి సత్తా ఎంటో తెలుస్తది. ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్




జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు,పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.వారు మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్ లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు.సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికారం మదం ఇంకా తగ్గలేదని దమ్ముంటే హుజురాబాద్ లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు.ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా,విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో,గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు.ఎమ్మెల్యే పదవి పరువు తీస్తున్నాడని,చనిపోతా అంటే ఓట్లు వేసినా హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో హుజురాబాద్ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టేలా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజురాబాద్ పరువు తీయలేదని అన్నారు.నీయోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల వినిపించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో,నాయకులతో గొడవలు పెట్టుకుని హుజురాబాద్ కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్థిస్తుందా? అని ప్రశ్నించారు.హుజరాబాద్ లో గతంలో చెప్పినట్టుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని దానికి కట్టుబడి ఉన్నామని ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ ఆవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని,కౌశిక్ రెడ్డి కేటీఆర్,హరీష్ రావు కు డ్రైవర్ ఆ లేక హుజురాబాద్ ప్రాంత ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు.కేటీఆర్,హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని కోరారు.బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రజాసేవకే అంకితమైన ముద్దసాని నరసింహారెడ్డి

సంతాప సభలో కంచర్ల రామకృష్ణారెడ్డి వలిగొండ జనవరి 13 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలంలోని.మొగిలి పాక మాజీ సర్పంచ్ ముద్దసాని నరసింహారెడ్డి. తన చిన్ననాటి నుండి ప్రజాసేవకే అంకితమై తన జీవితాంతం కృషి చేశాడని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు మొగిలి పాకలో ముద్దసాని నరసింహారెడ్డి సంతాప సభ మామిడి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం పాటుపడిన వ్యక్తి అని ఆయన అన్నారు. గ్రామంలో ఏ ఒక్క కుటుంబానికి ఏ ఒక వ్యక్తికి ఇబ్బంది అయినా కులము చిన్న పెద్ద తేడా లేకుండా సేవ చేసిన వ్యక్తి అని ఆయన కొనియాడారు ప్రజల కోసం పనిచేసినటువంటి నరసింహారెడ్డికి సభకు ముందు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. మొగిలి పాకలో చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచినగొప్ప వ్యక్తికి విగ్రహము పెట్టాలని సభలో తీర్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సంతాప సభ నిర్వాహకులు ముదసాని శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు మర్రి మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి సిపిఐఎం మండల నాయకులు మోగిలిపాక గోపాల్ , బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు రాచకొండ కృష్ణ నరసింహారెడ్డి కుమారులు ముద్దసాని నరోత్తం రెడ్డి ముద్దసాని నవీన్ రెడ్డి అల్లుడు దుర్గారెడ్డి పులిపలుపుల రాములు మాజీ సర్పంచులుజక్క గణేష్ రెడ్డి జక్కుల శంకరయ్య మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్, సామఇంద్రారెడ్డి, మొగిలి పాక పాపయ్య, నరేంద్ర చారి, నాయకులు యాస అంజిరెడ్డి నిషాకర్ రెడ్డి మహంకాళి సిద్దయ్య గంట బిక్షపతి మచ్చ మల్లేశం, మాజీ అధ్యక్షులు మర్ల మల్లేశం, వెంకన్న, సింగల్ విండో మాజీ డైరెక్టర్ జక్క నరసింహారెడ్డి, జడిగే నరసింహ, మచ్చ స్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వేయి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)



బచ్చన్నపేట మండలంలోని ఆలీపూర్ గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 07వ తారీఖున జరగబోయే వేయి గొంతుక లు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చేయాలని అలింపురం గ్రామ అధ్యక్షులు చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ, ఆధ్వర్యంలో మాదిగ పల్లెలో దండోరా వేయడం జరిగింది అనంతరం ఎంఎస్పి జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 వ తేదీన జరగబోయే వేయి గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమం లో ప్రతి ఒక మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలిరావాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని అంతిమ లక్ష్యాన్ని నెరవేర్చారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేసేది తెలంగాణ రాష్ట్రంలోనే అని నిండు శాసనసభలో ఇచ్చిన మాట ని లుపుకోవాలని లేనియెడల మాదిగల అగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై దండరా వెయ్యక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు అల్వల అనిల్ కుమార్ మాదిగ, విహెచ్పిఎస్ పాకాల రమేష్ మాదిగ, సుధాకర్ మాదిగ , అల్వల విజయ్ కుమార్ మాదిగ, గంధమాల నాగరాజు మాదిగ, అలింపూర్ సీనియర్ నాయకులు పాకాల మధు, పాకాల రవి, పాకల శేఖర్ మాదిగ, మల్లేష్ మాదిగ,పాకాల నర్సిములు మాదిగ,సత్తయ్య మాదిగ, గంధమాల సిద్దయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లి నైపుణ్యమే కాదు రాజకీయ చైతన్యం పెంచుకోవాలి

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిః పాలడుగు ప్రభావతి
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: జనవరి :13



మహిళలు రంగవల్లి లక్కీ వంటింటి లకే పరిమిత కాకుండా రాజకీయ చైతన్యం కూడా పెంపొందించుకోవాలని హైద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారుహాలియాలో పదో వార్డులో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటు నుంచి నేటి వరకు పాలకులు మహిళల పట్ల చిన్నచూపే చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు నేటి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు రాజకీయంగా ఆర్థికంగా సగభాగం అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందని మద్యానికి బానిసైన కుటుంబాలు ఇంటి పెద్దను కోల్పోయి వీధిన పడుతున్నారని తక్షణమే బెల్ట్ షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు పోలె బోయిన వరలక్ష్మి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనమ్మ రేవెల్లి వెంకటేశ్వర్లు పొదిల వెంకన్న జటావత్ రవి నాయక్ ప్రైస్ దాతలు బందులు సైదులు సంతోష్ పుష్పలత జిల్లా సైదులు తదితరులున్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పేదల బతుకుల పై భారం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ 16 వార్డు చెరుకు బావి ఏరియాలో అఖిలభారత మహిళా సంఘం మరియు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల సామాన్యుల మీద రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశం అంటుతున్నాయని అన్నారు, మరియు సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని అన్నారు. అదేవిధంగా మహిళలు దేశంలో అన్ని రంగాలలో ముందున్నారని ప్రజా సమస్యల మీద కూడా ముందుండి పోరాడి సాధించిన చరిత్ర మహిళలకు ఉందని యువత దేశం కోసం ముందుండి పనిచేయాలని అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యవర్గ సభ్యులు బత్తుల దాసు, డివైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఖయ్యూం పాషా మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ, దొడ్ల అందాలు నాయకులు పంతంగి సోమరాజు, వీరమల్ల యాదయ్య, ఎండి బాబు, ఎండి జానీ, సొల్లేటి శ్రీనివాస్ చారి, ఎల్లంకి సైదులు, బొంగు లింగస్వామి, బొంగు వెన్నెల కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది.

## ఎంపీ నిధులతో హై మాక్స్ లైట్స్ ఏర్పాటు

### పల్లెల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పల్లెల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా, భువనగిరి ఎంపీ చమల్లా కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో హై మాక్స్ లైట్స్ చేర్యాల వ్యవసాయ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న ఏర్పాటు చేయించారు. బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి,వివిఎస్ఆర్ నగర్ గ్రామ ప్రజల కోరిక మేరకు చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వేంకన్న భువనగిరి ఎంపీ చమల్ల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ నిధులు మంజూరు చేయించి హై మాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించడం జరిగింది. గ్రామంలో ఉన్న ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ సురేందర్ రెడ్డి, బొంబాయి యాదయ్య, గొడుగు కనకరావు, గొడుగు కమలాకర్, వెల్దారి నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఏర్పాటు.

వెయ్యి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమం విజయవంతం చేయుటకై, శివంపేట. ప్రజాగొంతుక న్యూస్,జనవరి 13:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,నూతన మండల కమిటీ నిర్మాణం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి 10 గ్రామాల నుంచి సుమారు 30 మంది ఎమ్మార్పీఎస్ మండల కమిటీ కి హాజరయ్యారు మాదిగ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పెద్దకొల్ల బిక్షపతి మాదిగ సీనియర్ నాయకులు ఎర్ర పోచయ్య, మాదిగ మాజీ మండల అధ్యక్షులు మరియు మండల సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్ మాదిగ సీనియర్ నాయకులు కట్టా శంకర్ మాదిగ కళా మండలి సీనియర్ నాయకులుసభాధ్యక్షులు.శివన్న గారి ఎల్లేష్ మాదిగముఖ్యులు. నరాల లక్ష్మణ్ మాదిగ, కట్ట శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెద్దకొల్ల లింగం మాదిగ ఉపాధ్యక్షులు కాల కంటి వెంకటేష్ మాదిగ,బొడ్డు రేవంత్ కుమార్ మాదిగ,తప్పెట్ల రాములు మాదిగ, జగని ధనరాజ్ మాదిగ,అధికార ప్రతినిధి. అబిగారి నర్సింలు మాదిగ కోశాధికారి. చింతకింది పోచయ్య మాదిగ,కొత్తల్ల మల్లేష్ మాదిగ,మంగాపురం రాజు మాదిగ బంగారు గారి నాగరాజు మాదిగ, బొడ్డు నర్సింలు మాదిగ, పెద్దకొల్ల నర్సింహులు మాదిగగౌరవ అధ్యక్షులు పెద్దకొల్ల బిక్షపతి మాదిగ, బొడ్డు ప్రభుదాస్ మాదిగసలహాదారులు. ఎర్ర పోచయ్య మాదిగ,కుంట రాజు మాదిగ ఈ నూతన మండల కమిటీ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ అధ్యక్షతన నిర్మాణం చేయడం జరిగింది.

# ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన కొయ్యడి శ్రీనివాస్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంక్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో ఆసక్తి పెంచుకోవాలని కొయ్యడి శ్రీనివాస్ అన్నారు . ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ సందర్భంగా పొచ్చన్నపేట గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు తమకు ఇష్ట మైన క్రీడపై అభిరుచి పెంచుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. పోతులరాములుయాదవ్ ,చింతపండు బాలకృష్ణ, జుకంటి కిష్టయ్య ,అరె హరి, బూడిగే నవీన్, గందల శ్రీకాంత్, మేకల ఉపేందర్, కొక్కలకొండ బాబు ,అరె గిరి ,మనోహర్, నవీన్,నిర్వాహహులు మంద శేషి, ప్రవీణ్ ,హరిష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





# నల్లమల్ల చెంచు పెంటలో అంజుత్ ఆధ్వరంలో నిత్యవసరాలు సరుకులు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



పదర మండలంలోని మద్దిమడుగు పరిధిలోని నల్లమల్ల చెంచు పెంటలో అంజుత్ ఆధ్వరంలో చెంచులకు దుప్పట్లు బియ్యం, మందులు,నిత్యవసరాలు సరుకులు. పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్,కేశవులు,సందీప్,శైలెందర్, శ్రీధర్,వెంకటేష్,రాజేష్,అంజిత్,గణేష్,విశ్వతేజ,చందు తదితరులు పాల్గొన్నారు.

# నాగలి పట్టిన రైతు నేస్తంతో రంగుల హరివిల్లు

పండగ పూట చూపుకు ఎంతో ఆకట్టుకుంది అంటున్న చూపరులూ

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్ /ప్రతినిధి (ప్రసాద్)




కాజీపేట మండలంలో సోమవారం బోగి పండుగ సందర్భంగా అంబేద్కర్ వీధి మడికొండ గ్రామానికి చెందిన బత్తుల హారిక సంక్రాంతి అంటే గుర్తుకొచ్చే గంగిరెద్దులు గొబ్బెమ్మలు అవే కాకుండా వ్యవసాయం పట్ల ప్రత్యేక దృష్టి సాగించే విధంగా బసవన్న నాగలి పట్టిన రైతు తెలుగింటి ఆడపడుచు పచ్చటి పొలంతో కూడిన రంగుల ముగ్గ వేసి తనలో ప్రత్యేకత చూపరులు ఆకట్టుకుంది ముగ్గును చూసి చూపరులు హారికను అభినందించారు.

# మాజీ ఎంపీ మందా జగన్నాథం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి (ప్రసాద్)



నాగర్ కర్నూల్ మాజీ లోక్ సభ సభ్యులు మందా జగన్నాథం పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు తనకు అత్యంత సన్నిహితుడైన మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు నాలుగుసార్లు లోక్‌సభ సభ్యుడిగా సామాజిక తెలంగాణ ఉద్యమకారుడిగా జగన్నాథం పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు వారి మరణం తెలంగాణకు దళిత సమాజానికి తీరని లోటు అని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసారని తెలిపారు జగన్నాథం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...




# జాతీయస్థాయి జూడో పోటీలకు మానేరు విద్యార్థులు....

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్

కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థల కు చెందిన విద్యార్థులు ఈనెల 18 నుండి 21 వరకు మహారాష్ట్రలోని పూణేలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల జూడో ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు విద్యాసంస్థల పీ ఈ టీ సిలివేరి మహేందర్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన 9వ రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో 57 కేజీల పై విభాగంలో బింగి మన్విత, 60 కేజీల లోపు విభాగంలో నిషిత్ రెడ్డిలు బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. జాతీయ పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు కైవసం చేసుకుని పాఠశాలకు, జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి ప్రిన్సిపల్ సరితా రెడ్డి పి ఈ టి లు సిలివేరి మహేందర్, జహద , శిరీష, తిరుపతి, స్వామి లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# నాగ పడగను బహుకరించిన అంబటి మహేందర్ రెడ్డి దంపతులు

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జనవరి/ 13



కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి గ్రామం లో ఉన్న శ్రీ శివరామ గిరి దేవాలయం లో ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి విశిష్టమైన రోజు సందర్భంగా శివుని కి అభిషేకం చేసి అంబటి. మహేందర్ రెడ్డి, లక్ష్మి దంపతులు వారి కుమార్తె, కుమారుడు మౌనశ్రీ, శ్రీనేష్ రెడ్డి కుటుంబం శివునికి నాగుపడగను బహు కరించడం జరిగింది, కోయగూరి. యాకుబ్ రెడ్డి, నీరజ దంపతులు శివునికి గోముఖం ను బహుకరించినారు ఈ పూజ లో బండారు. దయాకర్, నూకల. వెంకటేశ్వర్లు భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం భోగి మంటలు ఇళ్ల ముందు ముగ్గులు పిండి వంటలు ఘనంగా నిర్వహించారు ఉదయాన్నే మహిళలు కల్లాపి చల్లి రంగుల ముగ్గులు గొబ్బెమ్మలు పెట్టి ఆనందోత్సవంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు

# గుర్రంపోడు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు పాశం గోపాల్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడు మండల ప్రజలకు బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు రైతులకు వ్యాపారస్తులకు బిఆర్ఎస్ కార్యకర్తలకు గోపాల్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు భోగభాగ్యాలను అందజేసే భోగి పండుగ మకర సంక్రమణం జరిగే మకర సంక్రాంతి పండుగ కనుమను గుర్రంపోడు మండలంలోని రైతులు వ్యాపారస్తులు ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందాయకంగా జరుపుకోవాలని సంక్రాంతి పండుగ నాటికి రైతు ఇంటికి కొత్త దాన్యం చేరి రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లు విరిసి ఈ పండగ ప్రారంభం నుండి వచ్చే సంవత్సరం వరకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు రైతులు తమ భార్య పిల్లలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు



# రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ సోమవారం



మంచిర్యాల పట్టణంలో వ్యాపార ప్రాంతాల్లో రోడ్ విస్తరణ, భూగర్భ మురికి కాలువ ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. రోడ్ వెడల్పులో భాగంగా కూల్చివేతలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్రోడ్ మెయిన్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, వాటర్ ట్యాన్క్ రోడ్ లలో భూగర్భ మురికి కాలువలు, ఫుట్ పాత్ నిర్మాణం జరుపుతున్నట్లు చెప్పారు. ఫిబ్రవరిలో పనులు చేపట్టి జూన్ వర్షాకాలం లోపు నిర్మాణాలు పూర్తి చేసి సుందరీకరణ చేస్తానని భరోసా ఇచ్చారు. భూగర్భ మురికి కాలువలు, కేబుల్ వ్యవస్థ గురుంచి విన్న ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీ లలో ఇదే ప్రణాళిక అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారని తెలిపారు. అభివృద్ధి కి సహకరించాలని ఎవరు ఆటంకం కల్పించవద్దని కోరారు. మంచిర్యాల నియోజకవర్గం ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కర్షకులకు ఎంతో ఇష్టమైన పండుగని అన్నారు. కుటుంబసభ్యుల సందడి, పిండి వంటలు, కొత్త బియ్యంతో భోజనం ఇలా సంతోషంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు.



# డాక్టర్.మంద.జగన్నాథం కి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ పార్టీ శ్రేణులు...!!!

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మంద జగన్నాథం కి,నివాళులర్పించిన మహేశ్వరం మండల ఎంఎస్ఎఫ్ , ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా బక్కని రవి మాదిగ మాట్లాడుతూ మాజీ ఎంపీ మంద జగన్నాథం మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశాడు. నాలుగు సార్లు ఎంపీ గా నిలిచిన జగన్నాథం దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో పాటు పడ్డాడు.మంద కృష్ణమాదిగ చేసే ఉద్యమానికి ఎప్పుడు అండగా నిలిచిన గొప్ప నాయకుడు. ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న సమయం లో ఆయన మరణించడం చాలా బాధాకరమైన విషయం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్ పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,మండల ప్రధాన కార్య దర్శి నర్మద అర్జున్ మాదిగ, మండల అధికార ప్రతినిధి అధిరాల స్వామి మాదిగ, మండల కార్య దర్శి మల్లేష్ మాదిగ,అర్జున్ మాదిగ. రాజు మాదిగ, శేఖర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసిటిలో ప్లాట్లు అమ్ముకోవద్దు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

అమెజాన్ సాయంతో మీరా?న్పేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం.

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం మీరా?న్పేట్ గ్రామంలో అమెజాన్ సమస్త సహాయంతో నిర్మించిన ద్వాక్రా భవన్, గ్రంథాలయం, అంగన్వాడి స్కూల్, మంచినీటి ప్లాంట్, ఓపెన్ జిమ్, మరియు పార్క్ వంటివి నేడు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..... మహేశ్వరం నియోజకవర్గంలో అమెజాన్ సంస్థ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది వారికి ధన్యవాదాలు తెలిపారు.మీరా?న్పేట్ ప్రజలకు విజ్ఞప్తి దయచేసి ఎవరు కూడా ఫార్మాసిటీలో ప్లాట్లు అమ్ముకోవద్దని రాబోయే భవిష్యత్తు ఉంటుందని మరిన్ని కంపెనీలు రాబోతున్నాయి కాబట్టి దయచేసి ఎవరూ కూడా ప్లాట్లు అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అమెజాన్ సంస్థ ప్రతినిధులు, మరియు కందుకూరు మండలం నాయకులు మీరా?న్పేట్ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా బీసీ రాజ్యాధికార సమితి కోఆర్డినేటర్ గా చలమల్ల అంజయ్య

హైదరాబాద్ లో నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం



బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కోఆర్డినేటర్ గా మంచిర్యాలకు చెందిన చలమల్ల అంజయ్య నియామకం జరిగింది. ఈ మేరకు హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్.. చలమల్ల అంజయ్య కు నియామక పత్రం అందివ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రసంగించిన దాసు సురేష్.. అంజయ్య గారి నాయకత్వంలో మంచిర్యాల జిల్లాలో బీసీ ఉద్యమం గడపగడపకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మెజార్టీ వర్గాలకు రాజ్యాధికారం దక్కితేనే రాజ్యాంగ లక్ష్యం నెరవేరినట్టు అవుతుందని ఆయన తెలిపారు. నియామక పత్రం అందుకున్న చలమల్ల అంజయ్య మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా బీసీ ఉద్యమంలో చురుగ్గా పనిచేస్తున్న తనపై విశ్వాసంతో జిల్లా కోఆర్డినేటర్ గా నియమించినందుకు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ కు ధన్యవాదాలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలసందర్భంగా ఇచ్చినటువంటి కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీ కులగణన ఎలాంటి అవకతవకలులేకుండా పగడ్బందీగా జరపాలని డిమాండ్ చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జనరల్ సీట్లలో సైతం బీసీలు పోటీ చేసే విధంగా కార్యచరణ రూపొందించి ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడం జరుగుతుందన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ప్రతిష్టాపన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో భాగంగా బీసీలు కోరుతున్న కుల గణన సైతం చేపట్టి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచుకునే దిశలో బీసీల ఉద్యమం సాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కోర్ కమిటీ సభ్యులు బాస రాజేశ్వర్, బొమ్మ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయండి

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు %బాజ% వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం
ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి (ప్రసాద్)



గంగారపు శ్రీనివాస్ మాదిగ %మీఞా% హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి ఫిబ్రవరి 7న 1000 గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన ప్రపంచం చూడబోతున్న సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి బొడ్డు శాంతి సాగర్ మాదిగ %వీఞూ% హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సోంపల్లి అన్వేష్ మాదిగ %వీఞూ% మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలోఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ మరియు బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ధర్మసాగర్ మండల కేంద్రంలోని కాలనీలో డప్పు కళాకారులు మరియు మాదిగ ముద్దు బిడ్డ తో ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో వేల గొంతులతో చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలి వర్గీకరణ అమలుకై మాదిగలంతా ఏకంకండి కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుందంఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మరియు %మీఞా% అనుబంధ సంఘాల నాయకులు చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొట్టే కళ్యాణ్ మాదిగ. మండల నాయకుడు మాచర్ల బాబు, మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు చిలుక విజయ్ మాదిగ, రాహుల్ మాదిగ, బన్నీ, బొడ్డు రణదీర్, కనకం జయపాల్, కొట్టే పూర్ణచందర్, కనకం అక్షయ్ మాచర్ల పండు, మాచర్ల ఆరోగ్యం, గుండె రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు...

# గ్రామస్థాయి నుండి రాష్టస్థాయికి క్రీడాకారులు ఎదగాలి:

కల్లెం సుదర్శన్ రెడ్డి వలిగొండ జనవరి 13 ప్రజా గొంతుక.ప్రతినిధి




గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి మండల స్థాయి జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి క్రీడలకు క్రీడాకారులను ఎంపిక చేసి ఉన్నత స్థాయి క్రీడలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని సిపిఎం జిల్లా నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉండోత్సవాల సందర్భంగా నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ పోటీలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతులు గా షీల్డ్ 3016 రూపాయలను, ద్వితీయ బహుమతిగా2016 రూపాయలను ద్వితీయ బహుమతులుగా అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి వారికి పలు రకాలుగా సహకారం అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు కొమ్మిడి లక్ష్మారెడ్డి, జక్కా వెంకట్ రెడ్డి, బందారి ఎల్లయ్య పైళ్ళరవీందర్ రెడ్డి సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, వాకిటి వెంకట్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి వరికుప్పల సతీష్ వడ్డేమాన్ మధు, రవి, మారబోయిన ముత్యాలు,దొడ్డి బిక్షపతి, బుగ్గ వినోద్, వేముల జైపాల్ వేముల జ్యోతిబాసు దుర్గా ఉదయ్ మరబోయిన ప్రశాంత్ సతీష్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలోబోగివేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం శ్రీ సీతారాములను రంగురంగుల పూలతో లంకరించి అర్చకులు అర్చన చేశారు. భోగి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి లను దర్శించుకొనుటకు భక్తులు భారీగా తరలివచ్చారు. భజనలతో ఆటపాటలతో నగర సంకీర్తనలతో శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించడం జరిగిందని దేవాలయ చైర్మన్ దాచపల్లి మనోహర్ గుప్త తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాములు ధోనూరు వెంకటరామిరెడ్డి డబ్బికా జ్ఞానేశ్వర్ పులిగిల్ల బాబు చారి గట్టు శ్రీను పందుల యాదగిరి వినుకొండ ఉపేంద్రా చారి సురుగు ఉపేందర్ వినుకొండ రామాచారి వరకాంతం పద్మారెడ్డి, దాచపల్లి సునీత, దోనూరు జ్యోతి, అత్తాపురం రమ్యశ్రీ,రాచకొండ దేవి,సిలివేరు వెంకటేష్, సిలివేరు సురేశ్ రాచకొండ బిక్షపతి రాచకొండ అజయ్ గట్టు పవన్ కోయిగూర రోహిత్ వినుకొండ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీరక వికాసానికి దోహదపడుతాయి

యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిత్యం వహించాలి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల గ్రామంలో జనపల శుక్లవర్ధన్ రెడ్డి,లక్ష్మరెడ్డి స్మరక వాలీబాల్ ఉత్సవాలను పురస్కరించుకొని ఘనంగా టోర్నమెంట్ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదపడుతాయని అన్నారు. ముఖ్యంగా క్రీడలు యువతను ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. యువకులు క్రీడల్లో రాణించి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో మండల స్థాయి, జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తు తరాలు శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసంతో ఎదిగేందుకు తోడ్పడేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని కొనియాడారు.క్రీడల వల్ల జీవన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు.ప్రతి ఒక్క క్రీడాకారుడు స్నేహ భావంతో క్రీడలను ఆడాలని అన్నారు.తర్వాత క్రీడాకారులకు 25,000 వేలు విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, సొసైటీ చైర్మన్ మొగులయ్య, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్, పాంబండ చైర్మన్ మహిపాల్ రెడ్డి, హరిచందర్, సుభాష్ రెడ్డి, ఆనందం,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,క్రీడా నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్,బాల్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ బాయ్,సీనియర్ నాయకులు,శ్రీను,ఎల్లయ్య,ఆర్మీ జవాన్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శివం సాయి మార్కెటింగ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



జాహ్నవి టౌన్షిప్ వేదికగా సంక్రాంతి ముగ్గుల పోటీలు శివం సాయి మార్కెటింగ్ ఆధ్వర్యంలో దర్శన్ ఇంటర్నేషనల్ (బ్లాక్ స్టోన్ అగర్బత్తి) వారి సహకారంతో అంగరంగ వైభవంగా జరిగాయి 80 మంది మహిళామణులు పోటీలో పాల్గొన్నారు ప్రథమ బహుమతి 5000 రూపాయలు ద్వితీయ బహుమతి మూడువేల రూపాయలు తృతీయ బహుమతి 2000 రూపాయలుకన్సోలేషన్ 6మరియుఐపార్టిసిపేషన్ చేసినటువంటి ప్రతి ఒక్కరికి దర్శన్ ఇంటర్నేషనల్ వారు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ముగ్గులు చూడడానికి వచ్చిన 2000 మందికి షాంపిలు అగర్బత్తిలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దర్శన్ ఇంటర్నేషనల్ ఏబీఎం మల్లికార్జున్, శివ సాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్తా, టౌన్షిప్ అధ్యక్షులు పాటి సుధీర్ రెడ్డి,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు సింగరకొండ రవీందర్, బిక్కమల్ల కృష్ణ,వెంపటి శబరినాథ్, పబ్బతి వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు నగదు బహుమతి

సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని ఆకుల మైలారం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అండేకార్ సురేందర్ గఆధ్వర్యంలో అర్చన రాజు సహకారంతో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ఛ%టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళా మణులకు నగదు బహుమతి, ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులను ప్రధానం చేశారు.– ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గౌరిగె రాజు, ఎడ్ల రాంరెడ్డి, రావుల జంగయ్య, గుర్రం యాదగిరి, అల్లం శ్రీకాంత్, రావుల సురేష్, బొక్క భూపాల్ రెడ్డి, మదన్ పాల్ రెడ్డి, పందుల వెంకటేష్ గౌడ్, దేరంగుల నరసింహ, వంగూరు శ్రీశైలం, సిద్ధార్థ వెంకటరమణారెడ్డి, రావుల మహేష్, రితీష్, మహేష్, గౌరిగి ప్రవీణ్, ఎడ్ల అమరేందర్ రెడ్డి, నిమ్మగడ్డ ప్రభూ రావుల,ఐలయ్య, మహమ్మద్ అక్తర్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న బాల్సన్ నాయక్

అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ మధు క్రిషన్ చే ప్రదానం
ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 13) సూర్యాపేట:

పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా అవార్డు 2024ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా పురస్కారాన్ని అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ మధు క్రిషన్ చేతుల మీదుగా బాల్సన్ నాయక్ పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారాల కార్యక్రమం మైసూర్ లోని కింగ్స్ కోర్ట్ లో నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. రాజకీయనేతగా, సామాజిక వేత్తగా బలహీన వర్గాలకు చేస్తున్నా సేవల్ని గుర్తించి జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, కన్నడ సాహితీ వేత్తలు, కన్నడ రాజకీయ నేతలు పాల్గొన్నారు.






# యువత క్రీడల్లో రాణించాలి



ఘనంగా కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంనగర్ పరిధిలోని సూర్య నాయక్ తాండలో సంక్రాంతి సంబరాల ఉత్సవాలను పురస్కరించుకొని పరిగి తాలుక స్థాయి కబడ్డీ పోటీల టోర్నమెంట్ ను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించినారు.తర్వాత క్రీడా నిర్వాహకులకు 10,000 వేలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మనిషిని ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఉపయోగ పడతాయని అన్నారు. యువకులు క్రీడల్లో రాణించి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో మండల స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తు తరాలు శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసంతో ఎదిగేందుకు తోడ్పదేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని కొనియాడారు.క్రీడల వల్ల జీవన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు.ప్రతి ఒక్క క్రీడాకారుడు స్నేహ భావంతో క్రీడలను ఆడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,హరిచందర్, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, గోపాల్ నాయక్, కబడ్డీ నిర్వాహకులు సాయి, శ్రీనివాస్, రవి కుమార్, సూర్య నాయక్ తండా వాసులు, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుక

అమీర్ పేట్ గ్రామంలో కళ్యాణ వేడుక
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి మహోత్సవ కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో..... ఆలయ అధ్యక్షులు ఆవుల రమేష్, ఫ్రేమ్ శర్మ పంతుల బృందం, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉప సర్పంచులు మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు మరియు వివిధ దేవాలయ కమిటీ సభ్యులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీమంత్రి

కుటుంబ సభ్యులను పరామర్శించిన సబితా ఇంద్ర రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలోని 22వ డివిజన్ కార్పొరేటర్ మేకల విజయ రవీందర్ రెడ్డి సోదరుడు కీ"శే" మేకల దేవేందర్ రెడ్డి పరమపదించిన విషయాన్ని తెలుసుకొని జిల్లెలగూడలోని స్వగృహం చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి దేవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యరాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

/దబ్బుటి శేఖర్ ప్రజా గొంతుక న్యూస్ /



సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ జిల్లా ప్రజలందరికీ భోగి , మకర సంక్రాంతి , కనుము శు భాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతికి పండుగ వచ్చిందంటే ఆడపడుచులు ఇంటి ముంగట్లో ముగ్గులు వేస్తూ ,చిన్నారులు పతంగులు ఎగరవేస్తూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటూ చిన్నారులు పతంగులు ఎగిరే వేసేటప్పుడు కరెంటు వైర్లకు దూరంగా ఉండాలని బిల్డింగ్ పై ఎగరవేసేటప్పుడు జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులు పర్యవేక్షణలో ఉండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో "లవ్లీ లివింగ్ గ్రూప్ ఇన్ఫ్రా డెవలపర్స్" ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎస్.సంపత్ గౌడ్, సభ్యులు కె. కరుణాకర్ రెడ్డి, బిక్షపతి గౌడ్, విజయ్ కుమార్, బాపిరెడ్డి, డిఆర్కె మూర్తి, సతీష్ చక్రవర్తి, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గస్తులు గర్లపల్లి కృష్ణ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహరణ..

యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామం లో సంక్రాతి పండుగ సందర్భంగా ఈ మధ్య కాలం లో స్వర్గీస్తులు ఐనా గార్లపల్లి కృష్ణ రోడ్డు ప్రమాదంలో మరణించిన కృష్ణ పై క్రికెట్ టోర్నమెంట్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు తన క్లాస్మేట్ సభ్యులందరికీ ఈ టోర్నమెంట్ నిర్వహించారు ఈ కార్యక్రమాన్నిఎంపీటీసీ విజయ్ ఆంజనేయులు. ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఈ రాజు కుమార్, ఎస్ ఆనంద్, శ్రీనివాస్ గౌడ్,గార్లపల్లి శ్రీనివాస్, ఎర్ర భీమేష్,సరగాల్ల వెంకటయ్య, దిలీప్ కుమార్ గోపాల్, మహేష్ కుమార్, లక్ష్మణ్ తదితరులు అందరు పాల్గొన్నారు..

# పొంగులేటికి తప్పిన కారు ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పొంగులేటి కారుకు ప్రమాదం ఒకేసారి రెండు టైర్లు పేలడంతో కంట్రోల్ తప్పిన కారు డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ముప్పు తిరుమలాయపాలెం వద్ద వరంగల్ నుండి ఖమ్మం వస్తుండగా ఘటన సాయంత్రం 8-30 కి ఈ సంఘటన జరిగింది.ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మం చేరుకున్న పొంగులేటి ఈ ఘటనలో పొంగులేటితో పాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్.డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్,తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారని తెలుస్తుంది.

# శ్రీగోదారంగనాథ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

వలిగొండ జనవరి 13 ప్రజా గొంతుక ప్రతినిధి.



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వలిగొండ మండలంలోని వెంకటాపురం నందు నిర్వహిస్తున్న అధ్యాయ దినోత్సవాల్లో భాగంగా సోమవారం.అర్చకులు, వేదపండితులచే అంగరంగ వైభవంగా భక్తజన సమూహంతో కన్నుల పండుగగా నిర్వహించడమైనది. అనంతరం "నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్" నల్లగొండ వారిచే కూచిపూడి, భరతనాట్యం మరియు "చిందు యక్షగాణ కళాబృందం వారిచే మాయ సుభద్ర" నాటకం నిర్వహించడం జరిగింది. దేవస్థానం చైర్మన్ %ర%కార్యనిర్వహణాధికారి చే శ్రీ గోదారంగనాథ స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందచేశారుఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి. కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు కొడితాల కరుణాకర్, అర్చకులు మరియు సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై కౌశిక్ రెడ్డి అనుచిత వాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్






ఎమ్మెల్యే సంజయ్ పై కౌశిక్ వాఖ్యలు సరికాదు అనికాంగ్రెస్ శ్రేణుల ప్రెస్ మీట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదులి జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జర్నలిస్ట్ జెఎసి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ లో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రవిందర్ రావు మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాడి కౌశిక్ రెడ్డి అనుచితంగా వ్యవహరించడం అసభ్య పదజాలంతో మాట్లాడాన్ని త్రీవంగా ఖండించారు పార్టీ మార్చుతు గుండాయిజమ్ ప్రదర్శిస్తు తీరును పట్ల ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని సంజయ్ కుమార్ ఎదుగుదలను ఓర్వలేక పోతున్నారని అన్నారు ,మున్సిపల్ చెర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు ఎమ్మెల్యేల మంత్రులు అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై దాడి చెయ్యడం పట్ల చట్ట పరంగా చర్యలుతీకోవాలని ప్రజాస్వామ్య వాదులందరు ఈ సంఘటనను హర్శించరని అన్నారు ,కోల శ్రీనివాస్ మాట్లాడుతు జగిత్యాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పై దాడి చెయ్యడం వ్యతిరేకిస్తున్నామని ప్రతి సారి ఉనికి కోసం కౌశిక్ ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నాడని తెలిపారు ఇట్టి విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే రాజారెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు, నాయకులు రవిందర్ రెడ్డి, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, సామల్ల శ్రీనివాస్, బెజ్జంకి మోహన్ , సూర విజయ్,పళ్ళికొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఓ షాడో కాంట్రాక్టర్ : జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జగిత్యాల



పైసల కోసమే పార్టీ మారిండు.. పార్టీ మారిన ఎమ్మెల్యే పై స్పీకర్ చర్యలు తీసుకోవాలితెలంగాణ భవన్ లో జిల్లా తొలి జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రెస్ మీట్.లిఈ సందర్భంగా మాట్లాడుతూ...మంత్రులను అడిగిన ప్రశ్నకు కు జగిత్యాల ఎమ్మెల్యే కు మైక్ ఇవ్వడంతో అక్కడ గందరగోళం నెలకొంది అని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ను మీది ఏ పార్టీ అని అడిగారు.ఎమ్మెల్యే సంజయ్ బీఆరెస్ పార్టీ టికెట్ పై, సీఎం కెసిఆర్ బొమ్మతో గెలిసిన వ్యక్తి ఇది వాస్తవం కాదా? కౌశిక్ రెడ్డి పై ముందుగా చేయి చేసుకున్నది ఎమ్మెల్యే సంజయ్ యే.. కౌశిక్ రెడ్డి ఏ పదవి లేనప్పుడే తెరాస లో వచ్చారు.. మీ లెక్క ఈక్కడ గెలిచినా పార్టీ మారలేదు.మీలాగా ఎవరు కూడా డబ్బులకు అమ్ముడు పోలేదు.. 2014 లో మీరు గెలవకున్న అనేక కార్యక్రమం లో అప్పటి ఎంపీ కవిత మా ఎమ్మెల్యే సంజయ్ అని అన్నారు.మొన్నటి వరకు మిరే కదా నేను కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదు.. తెరాస కు రాజీనామా చెయ్యలేదు అన్నారు. కప్పుకున్న కండువా మూడు రంగుల కండువా అని, దానిపై ఏ పార్టీ గుర్తు లేదని మాట్లాడారు. 3 సార్లు టికెట్ ఇచ్చి రెండు సార్లు గెలిపించింది తెరాస పార్టీ.. మీరు మాట్లాడితే మాది కాంగ్రెస్ కుటుంబం అంటున్నరు .. కానీ ఎప్పుడు మీకు కాంగ్రెస్ నుండి అవకాశం రాలేదని గుర్తు ఎరగాలి..?మొదట్లోనే మాదీ కాంగ్రెస్ కుటుంబం నేను బీఆరెస్ కు రాను అని అంటే అప్పుడే అయిపోయేది కదా? జగిత్యాల అభివృద్ధి కి.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కి సంబంధం లేదు.. ఈయన ఒక షాడో కాంట్రాక్టర్ మాత్రమే.. జగిత్యాల ఇంత అభివృద్ధి జరిగింది అంటే.. కెసిఆర్, కవితక్క సహకారంతోనే.అక్కడి నుండి మంజూరు అయిన పనులకు కేవలం షాడో కాంట్రాక్టర్ గా మాత్రమే వ్యవహారించారు కదా? జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పైసల కోసం సొంత పనుల కోసం పార్టీ మారిండురాజకీయ బిక్ష పెట్టిన కవితక్క నే వెన్నుపోటు పొడిచిన ఈ ఎమ్మెల్యే కార్యకర్తలకు ఎమ్ చేస్తాడు.. ఒక్కసారి ఆలోచించండి.. కౌశిక్ రెడ్డి పై ఉద్యేశ పూర్వకంగా 3 కేసులు పెట్టారు. ప్రజాపాలన ఎక్కడ ఉంది.. రౌడీ పాలనా నడుస్తుంది.జగిత్యాల ప్రజల పక్షాన.. మీకు సవాల్ చేస్తున్నాం.. మీరు రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్ తెచ్చికో.. గెలిచి మాట్లాడు.. అసెంబ్లీ స్పీకర్ గారు నిన్న ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ పార్టీ అని చెప్పడం పరిశీలించి చర్యలు తీస్కువాలని కోరారు.తెలంగాణలో 80 సంవత్సరాలు దాటితే అవుగుణం వస్తది అంటారు కానీ జగిత్యాల ఎమ్మెల్యే 60 ఏళ్లకే అవకాశవాదాం %శీ% పార్టీ మారి అందోళనతో అవగుణంలో పడి పార్టీ మారారు.అభివృద్ధి అభివృద్ధి అని చెప్పుకుంటున్నా సంజయ్ కుమార్ గారుబోర్నపల్లి బ్రిడ్జి ,జగిత్యాలలో 4 వేల డబల్ బెడ్రూంలు ,మెడికల్ కాలేజీ మరియు కలెక్టరేట్ కవితక్క గారి చోరువతోనే వచ్చాయని అన్నారు.మీ సొంత గ్రామం అంతర్గామాలో పంటలు పండుతున్నాయి అంటే అది కాలేశ్వరం దయ అని మీరే గతంలో చెప్పారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు, కవితక్క గారు జైల్లో ఉన్నప్పుడు నువ్వు నమ్మకద్రోహంతో పార్టీ మారినా నువ్వు బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ గారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. 40 సంవత్సరాలు జీవన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటే నువ్వు కంటి డాక్టర్ వై ఉండి కార్యకర్తల కంట్లో నలుసుల మారావు అని అన్నారు.లిమొదటినుండి కాంగ్రెస్ పార్టీ కుటుంబ నేపథ్యం అంటున్నావు కదా నీకు దమ్ముంటే రాజీనామా చేసి కాంగ్రెస్ బి ఫాం మీద గెలువు అని ఛాలెంజ్ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ గారు.ఈ కార్యక్రమంలో ఎఎంసీ మాజీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ ఉదయశ్రీ,మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రావు మల్లేశం రాజు,సాగి సత్యం రావు పడిగెల గంగారెడ్డి సన్నిత్ రావు,వెంకటేశ్వర రావు చింతల గంగాధర్ టౌన్ ప్రెసిడెంట్ అనిల్ స్పందన శ్రీధర్ వీఎం గౌడ్ మహేష్ సాగర్ రాజేందర్ గౌడ్ ప్రతాప్ రెడ్డి ,యూత్ నాయకులు ప్రణయ్ ప్రతాప్ సాయి శ్రీనివాస్ గౌడ్ చందు

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దార కుమారస్వామి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట నియోజకవర్గ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేసిన మాల ఐక్యవేదిక నాయకులు దార కుమారస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాం౦ఔ దారులు వినియోగంతో మెడకు చుట్టుకొని చనిపోయే అవకాశం ఉంది విద్యుత్ స్తంభాలు తీగలు వద్ద గాలిపటాలు ఎగురవేయద్దు అన్నారు పతంగుల దారాలు పక్షుల మెడలకు బిగుచుకొని చనిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి చిన్నారులు తల్లిదండ్రుల పరిరక్షణలో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అభివృద్ధి

బీసీ సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లరాజు ముదిరాజ్
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి క్రిష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం శ్రీనివాస్ కి ఈడిగి ఆశన్న గౌడ్. కోరిక మేరకు 41,000 వేల రూపాయలు చెక్కును వారి ఇంటి దగ్గరకు వెళ్లి అందించిన గ్రామ సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ . ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో సీఎం ఆర్ ఫ్ తో వచ్చిన రూ.41,000 వేల రూపాయల చెక్కును భాస్కర్ గౌడ్ గారు బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, బోయిని రఘు, విజయ్ భాస్కర్, గొల్ల వెంకట్ రాములు, అవుశని రాములు, ప్యాట రాములు, మేకల యాదయ్య, మేకల శీను, మేకల రమేష్, బోయిని నర్సింహులు, బోయిని యాదయ్య, మేకల ప్రశాంత్ , మేకల ఆనందం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 13 (ప్రజాగొంతుక):

హఫీజ్ పేట్ డివిజన్ ఖైదమ్మకుంట కొత్తగా నిర్మించబోవు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ పనుల్లో భాగంగా ఖైదమ్మకుంట అభివృద్ధి పనులను గౌతమ్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు.

## సైడ్ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



మల్లంపల్లి గ్రామంలో సైడ్ కాలువల నిర్మాణ పనులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ దుగ్గొండి మండల నాయకులు ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూర్ కిరణ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్వర్ మండల నాయకులు చుక్క రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హింగ్ రామారావు, దుగ్గొండి మహిళ అధ్యక్షురాలు వెండి సక్కుబాయి, మండల్ నాయకులు అమ్మ రోహిత్, ప్రకాష్ మరియు మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడుగా కొండబోయిన సంపత్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:

బీజేపీ లింఘాలఘనపురం మండల అధ్యక్షుడిగా జీడికల్ గ్రామానికి చెందిన కొండబోయిన సంపత్ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు దశమంత్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వివిఎల్.ఎన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ అంజిరెడ్డి,మండల సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులకు కార్యకర్తలకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.మండలంలో పార్టీ బలోపేతం లక్ష్యంగా పని చేస్తానన్నారు.



## పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కచ్చిరు వద్ద స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం 2025 సంవత్సరం లో నూతన క్యాలెండర్ ఆవిష్కరించి భోగిమంటలు వేసి భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమణగోని శంకర్ మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ పోటీలను నిర్వహించడం గర్వకారణమని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు పుర ప్రముఖులు ముత్యాల భూపాల్ రెడ్డి బడుగు శ్రీరాములు గోషిక బిక్షపతి గోషిక పురుషోత్తం దాసోజు బిక్షమాచారి కల్పన యాదవ్ వనం ధనంజయ గోషక ధనంజయ తడక సురేఖ గోశిక నీరజ చింతకింది కిషోర్ చింతకింది అంజయ్య కిరణ్ రాజాపేట మహేష్ రాజాపేట ప్రవీణ్ చింతకింది సంపత్ నందు నవీన్ చింతకింది హరీష్ బొంగు వెంకటేష్ పోలోజు నందు గోషిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్ గాంధీ సంక్రాంతి శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 13 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు, అనాధికారులకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు ? బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహల మధ్య సంక్రాంతి పండగను జరుపుకోవాలాని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

# గోదారంగనాయకా స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో

ప్రజా గొంతుక జనవరి 13 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





ఉండాలితెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గోదారంగనాయకస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. ఆ భగవంతుని దివేనలతో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువై , రాష్ట్రాభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. భోగి పర్వదినం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన గోదారంగనాథ స్వామి కల్యాణోత్సవ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ఇరువురు తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గుత్తా సుఖేందర్ రెడ్డి , బాలు నాయక్ గార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీనిచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి , ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చెపిస్తానని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హామీనిచ్చారు. కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా , స్థానిక నాయకులు , వేలాదిమంది భక్తులు, తదితరులు పాల్గొన్నారు .

# అంగరంగ వైభవంగా గోదా రంగనాథస్వామి కళ్యాణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ప్రారంభమయ్యే ధనుర్మాస వ్రతంగోదా దేవి రంగనాథస్వామి వారికి నెలరోజులపాటు రోజుకి ఒక పాశురం చొప్పున పారాయనంచేసి ఇరవై ఏడవరోజున కూడారై రోజున స్వామి వారికి నూట ఎనిమిది కలిశాలలో ప్రసాదమును నివేదించిన తరువాత భోగి పండుగ రోజు గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం తో ధనుర్మాసం ముగుస్తుంది . అని అందరికీ తెలిసిన విషయమే దానిలో భాగంగా సోమవారం చర్ల మండలంలోని గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది మొదట గోదాదేవి విగ్రహమును ఆయిల్ బంక్ ఏరియాలోని ఆర్ఎంపీ డాక్టర్ సుధారాణి వారి ఇంటి వద్ద నుండి మేళతాళాలతో భక్త బృందం ఊరేగింపుగా బయలుదేరి అంబెద్కర్ సెంటర్ బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి దేవాలయం కి చేరుకోవడం జరిగినది.తరువాత రఘు థియేటర్ సెంటర్లో ఉన్న వరలక్ష్మి వారి ఇంటి వద్ద నుండి రంగనాథ స్వామి వారిని భక్త బృందం మేళతాళాలతో శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్దకు తీసుకురావడం జరిగింది.వైష్ణవ సాంప్రదాయ ప్రకారం ప్రవర పూజల్లో భాగంగా చేస్తూ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినది.ఈ గోదా రంగనాథ స్వామి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంలో ప్రత్యేకంగా చేసే ప్రసాదం"కదంబం"ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం కి హాజరైన భక్తులందరూ కళ్యాణాన్ని కన్నులారా తిలకించి భక్తిపార్వశ్యంలో మునిగిపోయారు.

# రాచ కొండ భిక్షమయ్య గౌడ్ జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి13) సూర్యాపేట:



రాచకొండ భిక్షమయ్య గౌడ్ జ్ఞాపకార్థం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద అనాథలకు,పేదలు, వికలాంగులకు, వృద్ధులు చలి నుంచి కాపాడుకునే విధంగా రాచకొండ భిక్షమయ్య కుమారుడు రాచకొండ ప్రభాకర్ గౌడ్, కూతురు దీక్షిత తో కలిసి సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. మా తండ్రి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పేదలకు సేవ చేయాలనే తపన నాలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ జనగామ మండల అధ్యక్షుడుగా మహేష్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



బీజేపీ జనగామ రూరల్ మండల అధ్యక్షుడుగా మహేష్ యాదవ్ రెండోసారి ఏకగ్రీంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో మరొక్కసారి మండల అధ్యక్షులు గా అవకాశం ఇచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.ఎల్.ఎన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి,పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్ మండల క్రియాశీల సభ్యులు,బూత్ అధ్యక్షులకు కార్యకర్తల అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.నాపై నమ్మకం తో తిరిగి అధ్యక్ష పదవి నియమించినందుకు ఇట్టి బాధ్యతను సిద్ధాంతాలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహిస్తూ,పార్టీ బలోపేతం లక్ష్యంగా,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

తెలంగాణ బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చ కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్,
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) (ఎర్రగడ్డ) :హైదరాబాద్ :జనవరి: 13



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,అధికారులకు ప్రజాప్రతినిధులకు సంక్రాంతి కనుము శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చ కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మాంజ దారాలు వినియోగంతో మెడకు చుట్టుకొని చనిపోయే అవకాశం ఉంది విద్యుత్ స్తంభాలు తీగలు వద్ద గాలిపటాలు ఎగురవేయవద్దు అని అన్నారు పతంగుల దారాలు పక్షుల మెడలకు బిగుచుకొని చనిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి చిన్నారులు తల్లిదండ్రుల పరిరక్షణలో ఉండాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు

# భోగి మంటల్లో చెడు తొలగి మంచి జరగాలి

సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి 46వ వార్డు అధ్యక్షుడు ఆంగోత్ భావ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా భోగిమంటల వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 13) సూర్యాపేట:





భోగిమంటల్లో చెడు తొలగి అందరికీ మంచి జరగాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 46వ వ వార్డు బిఆర్ ఎస్ అధ్యక్షుడు ఆంగోత్ భావ్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన భోగి మంటల వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యానగర్ చౌరస్తాలో పట్టణ ప్రజలు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున చేరి భోగి మంటల కాంతుల మధ్య కోలాటం వేస్తూ ఆనందంగా నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ దక్షిణ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, భోగి మంటల్లో చెడు ఆహుతై మంచి ఉదయించాలని,అందరి చేడు ఆలోచనలు బోగిమంటల్లో బూడిదవ్వాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆలోచనలు, అభివృద్ధితో ముందుకు సాగాలని,మార్పు మార్పు అనుకుంటా ఏడాదంతా పేర్లు మార్చడంతోనే గడిచిపోయిందని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పాలకులకు కనువిప్పు కలగాలనికేసీఆర్ లాంటి అభివృద్ధి ఆలోచనలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రావాలని ఈ సందర్భంగా తెలిపారు.పాడిపంటలు సమృద్ధిగా పండి తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గత పది సంవత్సరాలు బ్రహ్మండంగా అభివృద్ధి పదంలో ముందుందని,సంవత్సరం కాలంగా రేవంత్ పాలన మంచి ఫలితాలు పొందడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు.పాలకుల చెడు ఆలోచనలు భోగి మంటల్లో కాలిపోయి మంచి ఆలోచనలతో మార్పు రావాలని ఆకాంక్షించారు.ప్రజల కష్టాలు తొలగించి ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మద్దూరి సుధాకర్, పబ్బ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో భోగి మంటలు

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్

మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో భోగి మంటలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం జయభూమి వెంచర్ లో మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి మంటలు వేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం హాజరైబో సంప్రదాయ పండుగ బోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు .రైతులు పంటలు పండించి ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ కూతుళ్లు అల్లుళ్లు ఇంటికి వచ్చి ,మహిళలు ఇంటి ముందు ముగ్గులు వేసి గొబ్బిమ్మలు పెట్టి ,మగపిల్లలు పతంగులు ఎగరవేసి వాడ వాడలో ప్రతి ఇంటిలో కూడా పండగను జరుపుకుంటారు.ఆంగ్ల కొత్త సంవత్సర మొదటి పండగ ఇదేనని మున్సిపల్ ప్రజల అందరు సంతోషంగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు వెల్తురి జంగయ్య పొట్ట ప్రవీణ్ చింతల తిరుమలరెడ్డి తాడూరు పరమేష్ సుష్కాగుల వెంకటేశం ముగుదాల రాకేష్ నాగరాజు జెకర్తి తిశేఖర్ గొడుగు రమేష్ ఆనంద్ రెడ్డి రవి శ్రీశైలం భత్తుల వికాస్ తదితరులు పాల్గొన్నారు.



# బహుమతులు అందజేసిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జనవరి/ 13



క్రీడలతో మానసిక ఉల్లాసం,నైపుణ్యాలు పెంపొందుతాయని ప్రభుత్వ విప్ రామ్ చంద్ర నాయక్ అన్నారు. మండల కేంద్రంలో వేం కృష్ణారెడ్డి,పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థంగా తలపెట్టిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల లోని విజేతలకు బహుమతులను ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ రాం చంద్రనాయక్,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి,దస్రు నాయక్,అల్లం నాగేశ్వరరావు,అంబటి మహేందర్ రెడ్డి,రావుల మురళి,బండారి వెంకన్న,అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె పల్లెలలో . సంక్రాంతి సందడి..

సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్
తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13




చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.....తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో ఘనంగా ఈ నిర్వహించే సంక్రాంతి పండుగతో ప్రజలలో కొత్త వెలుగులు నింపాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ..... తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్

# గొప్ప మానవతావాది లయన్స్ ఫౌండర్ మెల్విన్ జోన్స్

**పూర్వ జిల్లా గవర్నర్ కన్నా ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ(జనవరి 13):**




సమాజంలోని అవసరార్థులను అవసర సమయంలో ఆదుకునే సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్ ను స్థాపించిన మెల్విన్ జోన్స్ గొప్ప మానవతా వాది అని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు.సోమవారం ఉదయం పట్టణంలో స్థానిక లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో జరిగిన మెల్విన్ జోన్స్ 146వ జయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లయన్ కన్న మాట్లాడుతూ 1879లో జన్మించిన మెల్విన్ జోన్స్ సేవా భావంతో తోటి వారిని ఆదుకోవాలనే సంకల్పంతో 1917లో లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థను స్థాపించారని అన్నారు."మనం సేవ చేద్దాం" నినాదంతో స్థాపించిన లయన్స్ సంస్థ 2017లో శతవార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించుకుని ద్వితీయ శతాబ్ది తొలి దశాబ్దిలో ఉన్న లయన్స్ సంస్థ నూతన నినాదం "వేర్ దేరీజ్ ఏ నీడ్ దేర్ ఈజ్ ఏ లయన్" నినాదంతో విశ్వవ్యాప్తంగా ప్రతిరోజు లక్షల మందికి సేవ చేస్తున్న ఏకైక సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్ అన్నారు.1926 లో అందత్వ నివారణ ఉద్యమం మొదలు పెట్టి విశ్వ వ్యాప్తంగా కోట్లాది మంది కి కంటి చూపు ప్రసాదించిన ఏకైక సంస్థ లయన్స్ అని గుర్తు చేశారు.ప్రస్తుతము విశ్వ వ్యాప్తంగా అవసరమని భావించిన 8 సేవా కార్యక్రమాలు గుర్తించి క్లబ్ ల ద్వారా అమలు చేస్తున్నారు.ఇందులో ప్రధానంగా ప్రపంచాన్ని మహమ్మారిగా పట్టి పీడిస్తున్న మధుమేహం పట్ల అవగాహన నివారణ,అంధత్వ నివారణ,చిన్న పిల్లల క్యాన్సర్ నిర్ధారణ,ఆకలి నివారణ కు అన్న ప్రసాద వితరణ,పర్యావరణ పరిరక్షణ,మానవతా వాద చేయూత,ప్రకృతి బీభత్సాల సందర్భంలో తక్షణ సహాయం, యువకుల ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహిస్తు సేవలందిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల 8 లయన్స్ జిల్లాల పరిధిలో గల సుమారు ఆరు వందలకు పైగా గల లయన్స్ క్లబ్ లు మానవతా దృక్పథం కలిగి సేవ చేస్తున్నారని,మహనీయుని జయంత్యుత్సవాలు లయన్స్ క్యాలెండర్ ఆఫ్ ఈ వెంట్స్ లో బాగంగా జరుపుకోవడం ఆ మహనీయునికి సమర్పించే ఘనమైన నివాళి అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు,జిల్లా క్యాబినెట్ అదనపు కార్యదర్శులు,శ్రీరాం శ్రీనివాస్,గంగిశెట్టి ప్రమోద్ కుమార్, పూర్వ రీజియన్ చైర్మన్ లు అల్లాడి ప్రభాకర్ రావు,నాగబండి రవీందర్, ఏనుగు నర్సిరెడ్డి,లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ అధ్యక్షుడు గోడిశాల శివరామ కృష్ణ,మిలీనియం క్లబ్ అధ్యక్షుడు గాదె నర్సింహులు,కింగ్స్ క్లబ్ అధ్యక్షుడు డా.రంజిత్ కుమార్,వివిధ క్లబ్ ల నాయకులు వేమల్ల నర్సిరెడ్డి,బైరు వెంకటేశ్వర్లు, గట్టు శ్రీనివాస్,బిజ్జాల నవీన్ కుమార్,అల్లాడి మహేశ్వర్ రావు, బచ్చు రమేశ్,కందుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) (నాగార్జునసాగర్ నియోజకవర్గం:జనవరి:13



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు,అధికారులకు ప్రజాప్రతినిధులకు సంక్రాంతి కనుము శుభాకాంక్షలు తెలియజేసిన నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మాంజ దారాలు వినియోగంతో మెడకు చుట్టుకొని చనిపోయే అవకాశం ఉంది విద్యుత్ స్తంభాలు తీగలు వద్ద గాలిపటాలు ఎగురవేయవద్దు అని అన్నారు పతంగుల దారాలు పక్షుల మెడలకు బిగుచుకొని చనిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి చిన్నారులు తల్లిదండ్రుల పరిరక్షణలో ఉండాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు

## పేకాట స్థావరాలపై దాడులు ఆరుగురు అరెస్టు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 13)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గంగిరేణి గూడెం గ్రామ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు శాయంపేట పోలీసులు పేకాట ఆడే స్థావరాలపై దాడులు నిర్వహించారు ఈ దాడులలో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 9940/- రూపాయలు ఒక కారు ఒక బైకు ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు ఈ దాడులలో ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## భోగ బాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలి

**రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలుమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్**



భోగ బాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారుకుల,మతాలకు అతీతంగా సమస్త రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారురాష్ట్రానికి వెన్నెముకగా నిలిచిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి సాధించడం సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు ఇది రైతునామ సంవత్సరమని రాష్ట్ర ప్రభుత్వం రైతుపక్షపాతి అని చెప్పడానికి యావత్ భారత దేశంలోనే తెలంగాణా రైతాంగం కనీవినీ ఎరుగని రీతిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించడం అద్దం పడుతుందన్నారురాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు గాను గడిచిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్ ల నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు గాను బృహత్ ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారుఅభివృద్ధికి విద్యనే తొలిమెట్టు అని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలు నెలకొల్పుతున్నట్లు ఆయన వెల్లడించారు.విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం కామన్ డైట్ ప్రవేశ పెట్టడంతో పాటు ఏక కాలంలో 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారుఅంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతిగృహాలలో ఉంటూ విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఇకపై సన్న బియ్యం అన్నం వడ్డించ బోతున్నట్లు ఆయన తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చెయ్యడంతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు పౌర సరఫరాల శాఖలో తెచ్చిన అనేక సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు ఇచ్చాయని,గడిచిన దశాబ్దాకాలంగా బ్రష్టు పట్టిపోయిన నీటిపారుదల రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామన్నారుఇదంతా రాష్ట్రసర్వోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అని ఇందులో రాష్ట్ర ప్రజలు భాగస్వామ్యం అయి ఇతోధికంగా తోడ్పాటునందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్
ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ఈ సందర్భంగా డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని,సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని,సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ఆర్టీఐ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.